# ‘దేశ్ బిక్నే నహీ దేంగే’

## ప్లకార్డులతో ప్రతిపక్ష ఎంపిల నిరసన




**న్యూఢిల్లీ :** అదానీ అంశంపై జాయింట్ పార్లమెంటరీ దర్యాప్తు జరిపించాలని తమ డిమాండ్‌ను పునరుద్ఘాటిస్తూ ప్రతిపక్ష ఎంపిలు రోజుకో రకంగా వినూత్న రీతిలో తన నిరసనను వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగా గురువారం పార్లమెంట్ కాంప్లెక్స్ వెలుపల పలువురు ప్రతిపక్ష ఎంపిలు హిందీ అక్షరాలతో ‘దేశ్ బిక్నే నహీ దేంగే’ అని విడివిడిగా రాసిన పల్లుకార్డులు చేబూని నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ వాద్రా సహా పార్టీకి చెందిన పలువురు ఎంపిలు, అదే విధంగా డిఎంకె, వామపక్ష పార్టీలు, ఇతర ప్రతిపక్ష పార్టీలకు చెందిన సభ్యులు మకరద్వారం ఎదుట మెట్లపై నిలబడి ప్లకార్డులను ప్రదర్శిశిస్తూ నిరసన ప్రదర్శన చేశారు. మోదీ, అదానీల మధ్య జరిగిన కుమ్మక్కు వ్యవహారానికి వ్యతిరేకంగా వారు నినాదాలు చేశారు. ఈ అంశంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి) విచారణకు డిమాండ్ చేశారు. కాగా బుధవారం నాడు పలువురు ప్రతిపక్ష ఎంపిలు ఒక చేతిలో త్రివర్ణ పతాకం, మరో చేతిలో ఎర్ర గులాబీతో అధికార పార్టీకి చెందిన బిజెపి సభ్యులను సభకు ఆహ్వానించారు. సభా కార్యకలాపాలు, అదానీ వివాదం సహా అన్ని అంశాంలపై చర్చ జరిగేలా చూడాలని కోరారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రధాన పార్లమెంటు భవనంలోకి ప్రవేశిస్తున్నప్పుడు త్రివర్ణ పతాకాన్ని కార్డు రూపంలో అందించారు. మంగళవారం ఎంపిలు ముదురు నీలిరంగు ’ఝోలా’పై ప్రధాని నరేంద్ర మోదీ, పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ వ్యంగ్య చిత్రాలను ఒకవైపు ముద్రించి, మరోవైపు ‘మోదీఅదానీ భాయ్‌భాయ్‘ అని వ్రాసిన బ్యాగ్‌లతో నిరసన తెలిపిన విషయం తెలిసిందే. సోమవారం కూడా ఇండియా కూటమి పార్టీలకు చెందిన నాయకులు అదానీ వివాదంపై పార్లమెంటు కాంప్లెక్స్‌లో నిరసన వ్యక్తం చేశారు, రాహుల్ గాంధీ ఈ అంశంపై మోదీ, అదానీల ముసుగులు ధరించి మాక్ ‘ఇంటర్వ్యూ‘ నిర్వహించారు. శీతాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి అదానీ అంశంపై విపక్షాల నిరసనలు పార్లమెంట్ ఆవరణలో కొనసాగుతున్నాయి.

# హథ్రాస్ హత్యాచార బాధిత కుటుంబంతో రాహుల్‌గాంధీ భేటీ

**హథ్రాస్ :** ఉత్తరప్రదేశ్‌లోని హథ్రాస్‌లో సెప్టెంబరు 2020లో సామూహిక అత్యాచారానికి గురై మృతి చెందిన దళిత మహిళ కుటుంబాన్ని ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ గురువారం పరామర్శించారు. రాహుల్ ఉదయం 11.15 గంటలకు బూల్ గర్హీ గ్రామానికి చేరుకున్నారు. ఆయన రాక సందర్భంగా జిల్లాలోని చాంద్‌పా ప్రాంతంలోని ఆమ్మేలట్ లోపల, వెలుపల పెద్ద ఎత్తున పోలీసులను మోహరింపచేశారు. కాగా, దళిత మహిళా కుటుంబం నివాసంలో రాహుల్ దాదాపు 35 నిమిషాల పాటు ఆ కుటుంబంతో ముఖాముఖి అయ్యారు. ఆ తరువాత ఆయన అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే అక్కడ వేచి ఉన్న విలేకరులతో మాట్లాడకుండానే అక్కడి నుంచి బయలుదేరారు. అనంతరం హథ్రాస్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు చంద్రగుప్తా విక్రమాదిత్య మీడియాతో మాట్లాడుతూ దళిత మహిళ కుటుంబంతో రాహుల్‌కు సంబంధం ఉందన్నారు. ఆయన ఎల్లప్పుడూ ఈ కుటుంబానికి అండగా ఉండారని, తరుచూ ఇక్కడికి వస్తూనే ఉంటారని చెప్పారు. నేడు కూడా వారి సమస్యలను వినడానికే వచ్చారని, వారి సమస్యలపై పోరాటాన్ని కొనసాగిస్తారన్నారు. రాహుల్ రాక ముందు కూడా విక్రమాదిత్య పిటిఐతో మాట్లాడుతూ రాహుల్‌జీ, ప్రియాంకాజీ దేశ వ్యాప్తంగా దుఃఖంలో ఉన్న ప్రజలతో ఎప్పటికప్పుడు టచ్‌లోనే ఉంటారని చెప్పారు. అదే విధంగా హథ్రాస్‌లోని దళత మహిళా కుటుంబానికి కూడా అండా నిలబడ్డారన్నారు. హథ్రాస్‌లో రాహుల్ పర్యటనపై ఉత్తరప్రదేశ్ డిప్యూటీ సిఎం బ్రజేష్ పతాక్ విమర్శలు చేశారు. రాహుల్ గందరగోళంలో ఉన్నాడని, కేసు స్థితిగతుల గురించి ఆయనకు తెలినట్టుగా లేదన్నారు. ఇదిలా ఉండగా, 2020, అక్టోబర్ 3వ తేదీన కూడా రాహుల్, ప్రియాంకాగాంధీ అత్యాచారానికి గురైన మృతి చెందిన మహిళ కుటుంబంతో సమావేశమయ్యారు. బాధితురాలుకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తూనే ఉంటామని హామీనిచ్చారు. 2020, సెప్టెంబరు 14వ తేదీన 19 ఏళ్ల దళిత మహిళపై సామూహిక అత్యాచారం జరిగిన విషయం తెలిసిందే. అనంతరం ఆ మహిళ ఢిల్లీలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. గత నెలలో కూడా రాహుల్‌గాంధీ హింసాత్మక సంభల్ జిల్లాలో బాధిత కుటుంబాలను కలిసేందుకు ప్రయత్నించగా, బయటి వ్యక్తులకు ప్రవేశం లేదని నిషేధాజ్ఞలు అమలులో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక అధికార యంత్రాంగం ఆయనను అడ్డగించింది.



# అందుకే ధన్‌ఖడ్‌ను తొలగించాలని తీర్మానం

## పది అంశాలతో కారణాలు వివరించిన ఖర్గే

**న్యూఢిల్లీ :** రాజ్యసభలో ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కడం ఆనవాయితీగా మారిందని, చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని రాజ్యసభ ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. ‘నిరంతర హేళన చేయడం, అనవసరమైన ధృవీకరణ కోసం పట్టుబట్టడం,అసంబద్ధ వ్యాఖ్యలు చేయడం, ప్రజా ప్రాముఖ్యత కలిగిన అంశాలను చర్చించే జాబితాలో చేర్చేందుకు నిరాకరించడం’ ద్వారా నిరంతరం ప్రతిపక్ష సభ్యుల భావప్రకటనా స్వేచ్ఛను రాజ్యసభ చైర్మన్ అణచివేస్తున్నారని ఆయన విమర్శించారు. ఉపరాష్ట్రపతి పదవి నుంచి ధన్‌ఖడ్‌ను పదవి నుంచి తొలగించాలని ఇండియా కూటమి రాజ్యసభ సభ్యులు నోటీసు ఇచ్చిన నేపథ్యంలో ఆయన గురువారం ‘ఎక్స్’ వేదికగా స్పందించారు. రాజ్యసభలో ప్రతిపక్షాల ‘మాట్లాడే హక్కు’, ‘అభిప్రాయ వ్యక్తీకరణ’ను బలవంతంగా అణచివేయడం ఆనవాయితీగా మారిందని ఆరోపించారు. ‘రాజ్యసభలో ‘ప్రజాస్వామ్యాన్ని’ తుంగలో తొక్కి, ‘సత్యాన్ని లొంగదీసుకోవడం’ నిరంకుశ ఆనవాయితీగా మారిందని, స్థాపిత ’పార్లమెంటరీ పద్ధతుల’పై దాడి ప్రోత్సహించబడుతుంది మరియు ’నైతిక ప్రవర్తన’ రాజ్యసభలో విస్మరింబడిందని, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం పవిత్ర సమావేశ మందిరాన్ని రక్షించాలనే తమ పట్టుదల అని అన్నారు. క్రూరమైన, ప్రాణాంతకమైన, దాడిలో సైతం కాలపరీక్షలో గౌరవింపబడుతున్న పార్లమెంటరీ పద్ధతుల మరింత ధృడంగా నిలబడుతుందన్నారు. తాము తలవంచబోమని, ప్రతి తోటి పౌరుడి ప్రజాస్వామ్య హక్కులను, మన పవిత్ర రాజ్యాంగాన్ని పరిరక్షించడంలో తాము అండగా ఉంటామని ఖర్గే స్పషం చేశారు. ప్రతిపక్షాలు ఎందుకు ఉపరాష్ట్రపతిని పదవి నుంచి తొలగించాలని నోటీసు ఇచ్చాయో అని చెప్పేందుకు పది అంశాలుగా ఆయన వివరించారు.

‘రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ప్రవర్తన, అతని నిష్పాక్షికతపై తీవ్రమైన ఆందోళనలను తెరతీసింది. ప్రతిపక్షాలపై తరచుగా విమర్శలు చేయడం, పదవికి ఉన్న అధికారాలను దుర్వినియోగం చేయడం‘ అని ఆయన ఆరోపించారు. ప్రతిపక్ష సభ్యుల భావప్రకటన స్వేచ్ఛను ఛైర్మన్ నిరంతరం ‘అణచివేసార’ని ఖర్గే పేర్కొన్నారు .‘నిరంతర హేళన, ప్రామాణీకరణపై అనవసరమైన పట్టుబట్టడం, అన్యాయమైన వ్యాఖ్యలు, చర్చకు ప్రజా ప్రాముఖ్యత గల అంశాలను జాబితా చేయడానికి నిరాకరించడం‘, అనేక సందర్భాల్లో, సభ్యులను మూకుమ్మడిగా సస్పెండ్ చేయడం ద్వారా ఛైర్మన్ తన అధికారాన్ని దుర్వినియోగం చేశారని, ఈ సస్పెన్షన్లను ఒక్క సెషన్‌కు మించి పొడిగించడం, అది ఆనవాయితీగా నెలకొల్పారని ఆయన అన్నారు. ‘సభ వెలుపల ప్రతిపక్ష నేతలను బిజెపి వాదనలను ప్రతిధ్వనించే విధంగా ఛైర్మన్ పదే పదే విమర్శిస్తున్నారని, సభలో ప్రతిపక్ష సీనియర్ సభ్యులను కూడా ‘పాఠాలు’ చెబుతున్నారని, తన రాజకీయ సైద్ధాంతిక సంస్థ ఆర్‌ఎస్‌ఎస్‌ను ప్రశంసించేందుకు పవిత్రమైన ఛైర్మన్ కుర్చీని అపవిత్రం చేసేందుకు దుర్వినియోగం చేశారని, ‘నేను ఆర్‌ఎస్‌ఎస్‌కు ఏకలవ్యుడ’నని అనడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉంద’ని ఖర్గే అన్నారు. సభ లోపల మరియు బయట కూడా ప్రభుత్వం పట్ల ఛైర్మన్ ‘అనవసరమైన సానుభూతి’ ప్రదర్శిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వివిధ సందర్భాల్లోప్రధానమంత్రిని మహాత్మా గాంధీతో సమానంగా చేసాడని, ప్రతిపక్షం ప్రధానమంత్రికి జవాబుదారీతనం కోరడం తప్పుగా భావించాడని అన్నారు. ప్రతిపక్షాల వాకౌట్లపై కూడా ఆయన వ్యాఖ్యలు చేసేవారని పేర్కొన్నారు. ప్రతిపక్ష నాయకుడితో సహా ప్రతిపక్ష సభ్యుల ప్రసంగాలలోని కీలకమైన భాగాలను ఏకపక్షంగా, దుర్మార్గంగా రికార్డుల నుంచి తొలగించాలని నిర్దేశిస్తారని ధన్‌ఖడ్‌ను ఉద్దేశించి ఖర్గే వ్యాఖ్యానించారు. రూల్ 267 ప్రకారం ఎటువంటి చర్చకు అనుమతించలేదని, దీనికి విరుద్ధంగా, అధికార పక్ష సభ్యులు పరిమితి లేకుండా వారి నోటీసులను వివరించడానికి తరచుగా అనుమతిస్తారని తెలిపారు. సన్సద్ టెలివిజన్ కవరేజీ పక్షపాతంతో కూడుకున్నదని, తరచుగా ప్రతిపక్ష బెంచ్‌లను చూపించడంలో విఫలమవుతుందని ఖర్గే ఆరోపించారు. ప్రతిపక్ష నాయకులు మాట్లాడేటప్పుడు, కెమెరా ఛైర్మన్ వైపు మరలుతుందని, అంతేకాకుండా, అన్ని పార్టీల ప్రాతినిధ్యంతో కూడిన జనరల్ పర్పస్ కమిటీని సంప్రదించకుండా టెలికాస్ట్ ప్రోటోకాల్‌కు సంబంధించిన ఆదేశాలు ఏకపక్షంగా మార్చబడ్డాయని విమర్శించారు. స్వల్పకాలిక చర్చలు, సావధాన తీర్మానాలు చాలా అరుదుగా అనుమతి పొందుతున్నాయని, యుపిఎ హయాంలో రాజ్యసభ మామూలుగా వారానికి ఒక స్వల్పకాలిక చర్చ , రెండు కాలింగ్ సావధాన తీర్మానాలకు అవకాశమిచ్చేదని గుర్తు చేశారు. ప్రస్తుత పదవీ కాలంలో, ప్రతిపక్ష సభ్యులచే అరగంట చర్చలు లేదా చట్టబద్ధమైన తీర్మానాలు లేవని, బిల్లులు కూడా తరచుగా పార్లమెంటరీ స్థాయీ సంఘాలకు రిఫర్ చేయడం లేదని వివరించారు.



# కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుపై ప్రివిలేజ్ మోషన్..

**న్యూఢిల్లీ :** కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుపై ప్రతిపక్ష ఎంపిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సభకు తాము అనర్హులమన్న ఆయన వ్యాఖ్యలపై మండిపడ్డారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుకు వ్యతిరేకంగా ప్రివిలేజ్ మోషన్ నోటీసు ఇచ్చారు. ప్రతిపక్షాలకు చెందిన సుమారు 60 మంది ఎంపిలు సభా హక్కుల తీర్మానానికి మద్దతు తెలిపారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు బుధవారం రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యులను విమర్శించారు. ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌పై ప్రతిపక్షాల విమర్శలను ఆయన తిప్పికొట్టారు. ఈ సందర్భంగా ‘మీరు కుర్చీని గౌరవించలేకపోతే, ఈ సభలో సభ్యులుగా ఉండే హక్కు మీకు లేదు’ అని ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి అన్నారు. కాగా, తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) ఎంపి సాగరికా ఘోష్ దీనిపై స్పందించారు. ప్రతిపక్ష ఎంపిలు రాజ్యసభలో ఉండేందుకు అనర్హులన్న కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుపై గురువారం ప్రివిలేజ్ మోషన్ నోటీసు ఇచ్చారు. ఈ తీర్మానంపై 60 మంది ప్రతిపక్ష ఎంపిలు సంతకం చేసినట్లు ఆమె తెలిపారు. మరోవైపు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సభను సజావుగా నడపడానికి కృషి చేయడం లేదని ఎంపి సాగరికా ఘోష్ విమర్శించారు. దీనికి బదులు ప్రతిపక్షాలను పదేపదే అవమానించడాన్ని ఆయన ఎంచుకున్నారని ఆరోపించారు. ‘ప్రతిపక్ష సభ్యులను రిజిజు అవమానించారు. పార్లమెంటు లోపల, బయట వ్యక్తిగత పదాలు ఉపయోగించారు. ఆయన ఉన్నత పదవికి ఇది తగనిది. తన పదవిని ఆయన పూర్తిగా దుర్వినియోగం చేయడమే’ అని ఆమె అన్నారు.



# ఓటర్ల జాబితా సవరణలో పార్టీలను భాగస్వాములను చేయండి

## ఢిల్లీ ఎన్నికల యంత్రాంగానికి ఎన్నికల కమిషన్ సూచన

**న్యూఢిల్లి :** చట్టబద్ధమైన నిబంధనల మెరకు రాజకీయ పార్టీల భాగస్వామ్యంతో ఓటర్ల జాబితాల సవరణ, నవీకరణ జరిగేలా చూడాలని ఢిల్లీ ఎన్నికల యంత్రాంగానికి గురువారం కేంద్ర ఎన్నికల సంఘం తెలిపినట్లు సమాచా రం. వచ్చే ఏడాది ప్రారంభం లో ఎన్నికలు జరగనున్న ఢిల్లీ లో ఓటరు జాబితా ను సరి చేస్తున్నప్పుడు తమ సూచనలను కచ్చితంగా పాటించాల్సిన అవసరాన్ని కమిషన్ నొక్కి చెప్పింది.ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు భాగస్వామ్యం చేస్తూ పూర్తి పారదర్శకతతో జరపాలని ఢిల్లీలోని అధికారులకు ఇసి చెప్పినట్లు తెలిసింది. రాజకీయ పార్టీల నుండి వచ్చే అన్ని ఫిర్యాదులను సత్వరమే , వాస్తవిక దృక్పదంతో పరిష్కరించాలని పేర్కొంది. క్లెయిమ్‌లు,అభ్యంతరాల జాబితాలను ప్రతి వారం రాజకీయ పార్టీలతో పంచుకోవాలని , సిఇఒ, జిల్లా ఎన్నికల అధికారి వెబ్‌సైట్లలో ప్రచురించాలని ఢిల్లీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ , సంబంధిత ఇతర అధికారులకు కూడా ఆదేశాలు జారీ చేసింది. క్షేత్ర స్థాయి పరిశీలన నిర్వహించకుండా, ఓటర్లకు విచారణకు అవకాశం ఉండేలా నోటీసును అందించకుండా,ఓటరల జాబితా నుంచి ఎటువంటి తొలగింపులు అనుమతించకూడదని తెలిపింది. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి రాజకీయ పార్టీలు లేవనెత్తిన అంశాలను పరిశీలించి, కమిషన్ తదుపరి సమీక్ష కోసం వాస్తవ వివరాలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితా నుండి ఓటర్ల పేర్లను తొలగించడాన్ని నిలిపివేయాలని కోరడానికి ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రతినిధి బృందం బుధవారం ఇసిని కలిసిన నేపథ్యంలో ఈ చర్యలకు ఉపక్రమించింది. ఢిల్లీ అసెంబ్లీ పదవీకాలం ఫిబ్రవరి 23తో ముగియనుంది. దీంతో ఫిబ్రవరిలోనే ఎన్నికలు జరిగే అవకాశం ఉంది.




# మహిళలకు నెలకు రూ. 1000

## ఢిల్లీలో కొత్త పథకం ప్రారంభించిన ఆప్

## ఎన్నికల తరువాత రూ. 2100కు పెంచుతామని హామీ

**న్యూఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీలో వచ్చే ఏడాది ఆరంభంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ హామీల వర్షం కురిపిస్తోంది. తాజాగా, ఢిల్లీలోని మహిళలకు నెలవారీగా రూ.1,000 సహాయం అందించేందుకు ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజనను ప్రారంభిస్తున్నట్లు ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ గురువారం ప్రకటించారు. ఎన్నికల తర్వాత ఆ మొత్తాన్ని రూ.2,100కి పెంచుతామని హామీ ఇచ్చారు. అయితే, త్వరలో ఎన్నికలు ప్రకటించే అవకాశం ఉందని, అందువల్ల ఎన్నికల తర్వాత మాత్రమే లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బు జమ అవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఫిబ్రవరి 2025లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సన్నద్ధమవుతున్న తరుణంలో, ఆప్ వరుసగా మూడోసారి అధికారాన్ని చేజిక్కించుకోవాలని ప్రయత్నిస్తోంది. ముఖ్యమంత్రి ఆతిశీ నేతృత్వంలోని ఢిల్లీ క్యాబినెట్ ఈ పథకానికి ఆమోదం తెలిపిందని, శుక్రవారం నుంచి మహిళలు తమ రిజిస్ట్రేషన్‌ను ప్రారంభించవచ్చని కేజ్రీవాల్ తెలిపారు. ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ గెలిస్తే పథకం కింద నెలకు రూ.2,100కి పెంచుతామని కూడా ఆయన ప్రకటించారు. ఈ పథకాన్ని మొదట 2024–25 బడ్జెట్‌లో రూ. 2,000 కోట్ల కేటాయింపుతో ప్రకటించారు. ‘ఈ పథకం మహిళల సాధికారతష వారి ఆర్థిక అవసరాలను తీర్చడం కోసం ఉద్దేశించబడింది. బిజెపి దీనిని ఉచిత ‘రేవ్డీస్’గా పిలుస్తున్నప్పటికీ, ఇది మన సమాజాన్ని బలోపేతం చేయడానికి ఒక అడుగుగా నేను భావిస్తున్నాను. డబ్బులు ఎక్కడి నుంచి వస్తాయని బిజెపి అడుగుతుంది, అయితే ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పాను...చేశాం’’ అని కేజ్రీవాల్ అన్నారు. ‘నేను మాంత్రికుడినని, లెక్కల మాంత్రికుడినని బిజెపికి చెప్పాలనుకుంటున్నాను’ అని ఆయన అన్నారు. తన పార్టీ ఎన్నికలలో అద్భుతంగా పనిచేస్తుందని కేజ్రీవాల్ విశ్వాసం వ్యక్తం చేశారు. మహిళలు వారికి చురుకుగా మద్దతు ఇవ్వాలని కోరారు. మహిళలంతా కలిసికట్టుగా పనిచేస్తే 60కి పైగా సీట్లు సాధిస్తామని చెప్పారు.



# ప్రధానికి ధల్లేవాల్ లేఖ

## 17వ రోజుకు చేరిన ఆమరణ దీక్ష, క్షీణిస్తున ఆరోగ్యం


## పజలు పెద్ద ఎత్తున ఆందోళనలో పాల్గొనాలని పిలుపు

**చండీగఢ్:** పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని ఖనౌరీ సరిహద్దులో గడిచిన 17 రోజులుగా ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్న పంజాబ్ రైతు నాయకుడు జగ్‌జీత్ సింగ్ దల్లేవాల్ గురువారం నాడు ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ప్రతి రైతుకు కనీస మద్దతు ధరను కల్పించడం జీవించే హక్కుతో సమానమని ఆయన కోరారు. ఇదిలావుండగా, సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు రాకేష్ తికాయత్ , హరీందర్ సింగ్ లఖోవాల్ శుక్రవారం దల్లేవాల్‌ను శుక్రవారం కలిసేందుకు ఖనౌరీ సరిహద్దును వెళ్ళనున్నారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు వారితో అర్థవంతమైన చర్చలు ప్రారంభించాలని పంజాబ్ అసెంబ్లీ స్పీకర్ కుల్తార్ సింగ్ సంధ్వాన్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ధల్లేవాల్ ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తుందని, ఆసుపత్రిలో చేర్చాల్సిన అవసరం ఉందని ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యుడు తెలిపారు. సుదీర్ఘ దీక్ష కారణంగా ఆయన బలహీనంగా మారారని చెప్పారు. ఒక వీడియో సందేశంలో ధల్లేవాల్ మాట్లాడుతూ ఇది ఎంఎస్‌పి కోసం పోరాటమని, ఇది పంజాబ్ భవిష్యత్తు , నీటి వనరులను కాపాడటానికి చేస్తున్న పోరాటమని,ఈ పోరాటంలో గెలవడం ముఖ్యమని, అందుకే ఆందోళనలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. తమ ఆందోళనను ఉపసంహరించుకోలేమని, రైతు నాయకులను నిరసన స్థలం నుంచి తొలగించలేరనే విషయం స్పష్టమైనప్పుడే ప్రభుత్వం చర్చలకు వస్తుందని ఆయన అన్నారు. తరువాత రైతు నాయకుడు అభిమన్యు కోహర్ తన రక్తంతో సంతకం చేసిన ధల్లేవాల్ ప్రధానికి రాసిన లేఖను విడుదల చేశారు. వివిధ డిమాండ్లకు మద్దతుగా ఫిబ్రవరి 13 నుంచి పంజాబ్, హర్యానా మధ్య ఖనౌరీ, శంభు సరిహద్దు పాయింట్ల వద్ద తమ ఆందోళన కొనసాగుతోందని దల్లెవాల్ లేఖలో పేర్కొన్నారు. మా ఉద్యమం జరుగుతున్న డిమాండ్లు కేవలం మా డిమాండ్లే కాదు, వివిధ సమయాల్లో ప్రభుత్వాలు చేసిన వాగ్దానాలని లేఖలో పేర్కొన్నారు.

# ఢిల్లీలో ‘పోస్టర్ వార్’

**న్యూఢిల్లీ :** రెండు నెలల తరువాత జరిగే ఢిల్లీ శాసనసభ ఎన్నికలకు రాజకీయ పార్టీలు పోటీపోటీగా ప్రచారం ప్రారంభించాయి. దేశ రాజధాని వీధులు, బహిరంగ ప్రదేశాలన్నీ ఎన్నికల ప్రచార పోస్టర్లతో హోరెత్తుతిస్తూ రాజకీయ పార్టీలు ఓటర్ల దృష్టిని ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. అధికార ఆప్, ప్రత్యర్థి బిజెపి పోస్టర్ యుద్ధంలో ఆధిపత్యం ప్రదర్శిస్తున్నాయి. ‘ఫిర్ లాయేంగే కేజ్రీవాల్’(మరోసారి కేజ్రీవాల్‌ను తీసుకు వద్దాం) ,‘అబ్ నహీ సహెంగే, బదల్ కే రహేంగే’ (ఇక భరించలేం.. మార్చేద్దాం..) వంటి రాజకీయ నినాదాలతో ప్రధాన రహదారులు, నివాస కాలనీలు, వాకింగ్ ఏరియాలు, మార్కెట్‌లలో బ్యానర్లు, బిల్‌బోర్డులను ఏర్పాటు చేశారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు మొదలు నగరంలోని రోడ్ల వరకు, హిట్ సినిమాలు, ట్రెండ్ల ఆధారంగా వినూత్న పోస్టర్లను ఆప్, బిజెపిలు రూపొందించాయి. అవినీతి , శాంతిభద్రతలతో సహా వివిధ సమస్యలపై తమ కథనాలను రూపొందించడానికి వాటిని విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. .


ప్రముఖ సినిమా డైలాగ్‌లు, పోస్టర్ల నుండి ప్రేరణ పొందిన ఎఐ రూపొందించిన పోస్టర్లు , వీడియోలను ఉపయోగించి ఓటర్లను ఆకర్షించడానికి రెండు పార్టీలు సృజనాత్మక వ్యూహాలను ఉపయోగించాయి. బ్లాక్ బస్టర్ ‘పుష్ప 2’ సినిమాలోని డైలాగ్స్, క్యాచీ వర్డ్స్‌ను ఉపయోగించి ఇరు పార్టీల వ్యూహకర్తలు ఒకరిపై ఒకరు ప్రచార దాడులు, ఎదురుదాడులకు దిగుతున్నారు. ఢిల్లీలో పెరుగుతున్న నేరాలతో సహా పెరుగుతున్న ఆందోళనలను హైలైట్ చేయడానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా లక్ష్యంగా ‘మిస్టర్ ఇండియా’ చిత్రంలో అమ్రిష్ పూరి ప్రతినాయక పాత్రతో ‘మొగాంబో ఖుష్ హువా‘ డైలాగ్‌తో కూడిన పోస్టర్‌ను ఆప్ రూపొందించింది. వీధుల్లో, ‘ఫిర్ లాయేంగే కేజ్రీవాల్’ నినాదంతో కూడిన కేజ్రీవాల్ ఫోటోలతో ఉన్న AAP పోస్టర్లు ప్రముఖంగా కనపడుతున్నాయి. ‘అబ్ నహీన్ సహేంగే, బాదల్ కే రహేంగే‘ అంటూ బిజెపి బ్యానర్లు కూడా ప్రజల దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నాయి. ‘కేజ్రీవాల్, జవాబ్ దో సడక్ మే గడ్డే హై? యా గడ్డో మే సడక్ హై ( మనకు రోడ్లలో గుంతలు ఉన్నాయా లేదా రోడ్లలో గుంతలు ఉన్నాయా? దీనికి కేజ్రీవాల్ జవాబు చెప్పాలి)లని, ‘ఝూటా కేజ్రీవాల్ (కేజ్రీవాల్, అబద్దాలకోరు)’ అని ముద్రించిన పోస్టర్ ఒకటి తూర్పు ఢిల్లీలో వెలిసింది. ‘జహా నల్ సే నాలే సా పానీ ఆయే, క్యా యే హై మేరీ ఢిల్లీ (ఇక్కడ కుళాయిల నుండి మురుగు నీరు ప్రవహిస్తుంది. ఇదేనా నా ఢిల్లీ?) దక్షిణ ఢిల్లీ ఫ్లైఓవర్ మీద ప్రదర్శించిన మరో పోస్టర్‌లో ప్రశ్నించారు. ఇంతలో, ప్రముఖ వెబ్ సిరీస్ ‘పంచాయత్’ నుండి ఐకానిక్ క్లిప్‌ను ఉపయోగించి ఆప్ తన ఎక్స్ హ్యాండిల్‌లో మరొక సృజనాత్మక వీడియోను పోస్ట్ చేసింది. ‘బిజెపి ఆయేగీ, బిజిలీ జాయేగీ’ అనే ట్యాగ్‌లైన్‌తో పాటు బిజెపి ఎన్నికైన తర్వాత స్విచ్ ఆఫ్ అయిన అభిమాని నడుస్తున్నట్లు వీడియోలో చూపిస్తుంది.




# రోడ్డు ప్రమాదాలపై.. తలదించుకోవాల్సి వస్తోంది

## లోక్‌సభ మంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ :** దేశ వ్యాప్తంగా చోటు చేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలపై కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. గత కొన్నాళ్లుగా రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరిగిపోతోందని, వాటిని నియంత్రించాలంటే ప్రజల ప్రవర్తనలో మార్పు రావాలని అన్నారు. తాను విదేశాల్లో సమావేశాలకు వెళ్లినప్పుడు రోడ్డు ప్రమాదాల అంశం చర్చకు వస్తే.. తల దించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణ అంశంపై ప్రశ్నోత్తరాల సమయంలో ఓ సభ్యుడు అడిగిన అనుబంధ ప్రశ్నకు లోక్‌సభలో గడ్కరీ సమాధానమిచ్చారు. రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రిగా ప్రమాణం చేసినప్పుడు కనీసం 50శాతం ప్రమాదాలను కట్టడి చేస్తానని లక్ష్యంగా పెట్టుకున్నానని చెప్పారు. వాటిని తగ్గించడం సంగతి పక్కన పెడితే.. రోజు రోజుకూ పెరిగిపోతుండటం ఆందోళన కలిగిస్తోందని, దీనిని సభాముఖంగా అంగీకరిస్తున్నానని చెప్పారు. ఈ పరిస్థితులు కచ్చితంగా మారాల్సిన అవసరం ఉందన్న ఆయన.. భారతీయుల ప్రవర్తనలో మార్పురావాలని, నిబంధనలను ప్రతి ఒక్కరూ గౌరవించినప్పుడే ప్రమాదాల నియంత్రణ సాధ్యపడుతుందని చెప్పారు. కాగా, ఏడాదిలో సగటున 1.78 లక్షల మంది రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారని, వారిలో 60 శాతం మంది 18–34 మధ్య వయస్సు వాళ్లేనని గడ్కరీ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో ఏటా 23 వేల మంది మృత్యువాత పడుతుండగా.. తర్వాతి స్థానాల్లో తమిళనాడు (18 వేలు), మహారాష్ట్ర (15 వేలు), మధ్యప్రదేశ్ (13వేలు) ఉన్నాయని సభకు వివరించారు. రోడ్డు పక్కన నిర్లక్ష్యంగా ట్రక్కులను నిలిపివేయడం ప్రమాదాలకు ప్రధాన కారణమవుతోందని గడ్కరీ వెల్లడించారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా బస్సులను రూపొందించాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. బస్సు కిటికీ పక్కన కచ్చితంగా ఓ సుత్తిని ఏర్పాటు చేయాలని, అత్యవసర సమయంలో పగల గొట్టేందుకు వీలుగా అద్దాలను డిజైన్ చేయాలని సూచించానన్నారు. గతంలో తన కుటుంబం కూడా రోడ్డు ప్రమాదం బారిన పడిన విషయాన్ని గుర్తు చేసుకున్న గడ్కరీ.. ఈ అంశం తనకు చాలా సున్నితమైనదని వివరించారు.



# 55గంటల పాటు శ్రమించినా దక్కని ప్రాణం!

## బోరుబావిలో పడ్డ ఐదేళ్ల బాలుడు మృతి



**జైపూర్ :** రాజస్థాన్‌లో ఆడుకుంటూ వెళ్లి 175 అడుగు ల లోతు ఉన్న బోరుబావిలో పడిన 5 ఏళ్ల బాలుడు మృ తి చెందాడు. 55 గంటల పాటు సహాయక చర్యలు చేప ట్టిన రెస్క్యూ సిబ్బంది ఎట్టకేలకు బాలుడిని సురక్షి తంగా బయటకు తీసుకొచ్చారు. కానీ, అపస్మా రకస్థితి లో ఉన్న బాలుడిని హుటాహుటిన ఆసుపత్రికి తరలిం చగా అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. అపస్మారక స్థితిలో ఉన్న బాలుడిని జిల్లా ఆస్పత్రికి తీసు కొచ్చినట్లు మెడికల్ ఆఫీసర్ దీపక్ శర్మ పేర్కొన్నారు. ఆర్యన్‌కు రెండు సార్లు ఈసీజీ ఇచ్చారని, అయినా ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయిందని తెలిపా రు. అంతకు ముందు బోరుబావిలో పడిపోయిన 13 గంటల తర్వాత బాలుడి కదలికలను కెమెరా ద్వారా చివరిగా గుర్తించినట్లు రెస్క్యూ సిబ్బంది చెప్పారు. దౌ సా జిల్లాలోలని కలిఖడ్ గ్రామంలో డిసెంబర్ 9 (సో మవారం) మూడు గంటల సమయంలో ఆర్యన్ తన తల్లితో ఆడుకుంటుండగా ఈ ఘటన జరిగింది. అనుకోకుండా ఇంటి పక్కనే ఉన్న 175 అడుగుల లోతున్న బోరుబావిలో ఆర్యన్ ఒక్కసారిగా పడిపోయాడు. వెంటనే గమనించిన కుటుంబసభ్యులు అధికారులకు సమచారం అందించారు. దీంతో ఘటనా స్థలానికి చేరు కుని రెస్క్యూ ఆపరేషన్‌ను అధికారులు ప్రారంభిం చారు. జిల్లా కలెక్టర్ దేవేంద్ర యాదవ్ అక్కడికి చేరుకుని మొత్తం వ్యవహారాన్ని పర్యవేక్షించారు.



## సిపిఐ సభ్యత్వ నమోదు

**ప్రజాపక్షం/డిండి:** భారత కమ్యూనిస్టు పార్టీ నూతన సభ్యత్వ పునరుద్ధరణలో భాగంగా గురువారం డిండి మండలంలోని శేషాయికుంట గ్రామంలో సిపిఐ గ్రామశాఖ సభ్యులకు సిపిఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, మండల సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్‌లు హాజరై నూతన సభ్యత్వాన్ని అందజేశారు. ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్, సిపిఐ గ్రామశాఖ సభ్యులు వరికుప్పల చంద్రయ్య, బండి అంజయ్య, ఇదమయ్య, అనిల్, శ్రీను, ఈశ్వరయ్య, దేవస్వామి, లచ్చయ్య, మల్లయ్య, బాలిది, శంకరయ్య, మల్లేష్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువత వ్యాపార రంగాల్లో రాణించాలి




**ప్రజాపక్షం/సూర్యాపేట:** యువత స్వయం స్వయం కృషితో వ్యాపారరంగాల్లో రాణించాలని సూర్యాపేట డిఎస్‌పి రవి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్ బ్లూసి చౌరస్తాలో సుబ్బమ్మ పికిల్స్ సాంప్రదాయ పచ్చళ్లు, పొడులు, స్వచ్ఛమైన నెయ్యి విక్రయాల షోరూంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండకు చెందిన యువకులు శ్రవణ్, రవిలు తమ మూడవ బ్రాంచ్‌ను సూర్యాపేటలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నాణ్యమైన, రుచికరమైన పచ్చళ్లు విక్రయించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి జిల్లా అధ్యక్షులు కారింగుల ఉపేందర్, పసునూరి దినేష్ బాబు, విజయ కృష్ణ, సందీప్, సాయితేజ పాల్గొన్నారు.

## మేల్‌శాంతి రవికి సన్మానం

**ప్రజాపక్షం/సూర్యాపేట:** జిల్లా కేంద్రంలోని ప్రముఖ మేల్ శాంతి ఆవుటపల్లి రవి స్వామిని అయ్యప్ప మాలాధారణ స్వాములు గురువారం ఘనంగా సన్మానించారు. కేరళ సాంప్రదాయ పద్ధతిలో తాంత్రిక పూజలు నిర్వహించడంలో ఆయన ప్రసిద్దిగావించారు. రంగు ముత్యంరాజు గురుస్వామి నివాసంలో జరిగిన పూజ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. అయ్యప్ప మాలాధారణ తీసుకున్న స్వాములు దీక్ష నియమాలు పాడిస్తూ హైందవ ధర్మం కాపాడేందుకు కృషి చేయాలని కోరారు. దీక్ష తీసుకున్న ప్రతి స్వామిలో మార్పు రావాలని అప్పుడే ఆ దీక్షకు సార్థకత చేకూరుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గురుస్వాములు వంకాయలపాటి శంకర్ స్వామి, భూపతి శ్రీనివాస స్వామి, లక్ష్మణ్ స్వామి, శ్రీను స్వామి, ముంతా శ్రీనివాస్, నిమ్మల శ్రీనివాస్, లక్ష్మణ్, వెన్న మధుకర్ రెడ్డి, అఖిల్, నాగయ్య పాల్గొన్నారు.



## ప్రభుత్వం దృష్టికి రవాణారంగ సమస్యలు



**ప్రజాపక్షం/కోదాడ:** దేశ వ్యాప్తంగా రవాణా రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు కోదాడకు వచ్చిన త్రిపుర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ఎంపి బిప్లబ్‌కుమార్‌దేవ్‌కు వినతిపత్రం అందించి సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా పెరిగిన డీజిల్, పెట్రోల్ ధరలు, ఇన్సూరెన్స్ ప్రీమియంలు, టోల్గేట్ ధరలతో రవాణా రంగం సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. 15 సంవత్సరాల కాలపరిమితి తర్వాత వాహనాలను రద్దు చేయడంతో చిన్న, చిన్న యాజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పెట్రోల్, డీజిల్ ధరలను జిఎస్టీ పరిధిలోకి తీసుకరావాలని, అన్ని సమస్యలపై పార్లమెంట్‌లో ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం కోదాడకు వచ్చిన సందర్భంగా వారిని శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బ్రహ్మం, కాటంరెడ్డి ప్రసాదరెడ్డి, పత్తిపాక జనార్ధన్ పాల్గొన్నారు.

## కుమార్తెతో సహా వివాహిత అదృశ్యం

**ప్రజాపక్షం/ నిడమనూరు:** మండల పరిధి ఊట్కూరు గ్రామానికి చెందిన వివాహిత మహిళ (28)తన ఏడేళ్ల కుమార్తెతో సహా అదృశ్యం అయినా సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది, నిడమనూరు ఎస్సై గోపాలరావు తెలిపిన వివరాల ప్రకారం సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి ఉట్కూరు గ్రామానికి చెందిన జేరిపోతుల నరసింహా అతని భార్య జేరిపోతుల ఝాన్సీ(28) కి మధ్య ఇటీవల పత్తి చేలో పత్తిని తీసేవి విషయంలో వాగ్వివాదం చోటు చేసుకుంది, ఈనెల 7న నరసింహా కూలి పనికి పోగా అదే రోజు సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో ఝాన్సీ(28) తన ఏడేళ్ల కూతురు శ్రీజ ను తీసుకొని ఐకెపి సెంటర్ వరకు వెళ్లి వస్తానంటూ ఇంటి పక్క వారికి చెప్పి వెళ్లిపోయిన ఝాన్సీ ఈనెల11 గురువారం వరకు తిరిగి రాకపోగా తన ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ వస్తుండడంతో ఇన్ని రోజులు బంధువుల ఇళ్లల్లో వెతికి ఎక్కడ సమాచారం లభించకపోవడంతో గురువారం ఝాన్సీ భర్త నరసింహా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జె గోపాల్ రావు తెలిపారు.

## నేడే అమృత్ 2.0 శంకుస్థాపన



**ప్రజాపక్షం/నందికొండ:** నందికొండ మున్సిపాలిటీగా ఏర్పడిన తరువాత మున్సిపాలిటీ అభివృద్ధి పనులలో భాగంగా చేపట్టిన కార్యక్రమంలో అమృత్ 2.0 ప్రాజెక్ట్ ఒకటి. ఈ ప్రాజెక్టును గత ప్రభుత్వ హయాంలో నెలకొల్పాలని చాలా రోజులు ప్రయత్నించగా అది కార్యరూపం దాల్చలేదు. దీనితో ప్రభుత్వం మారి కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పుడు మోక్షం లభించి ఒక కొలిక్కి వచ్చి శంకుస్థాపనకు నోచుకుంది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 44 కోట్ల రూపాయలతో ఈ ప్రాజెక్టును నందికొండ మున్సిపల్ కార్యాలయం వెనుక భా గంలో ఉన్న స్థలంలో నిర్మించ తలపెట్టిందని, నేడు స్థానిక ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి ఆధ్వర్యంలో అమృత్ 2.0 ఓఆర్‌హెచ్‌ఎస్ ట్యాంకుల నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల్లో సృజనాత్మకత

**ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించి వారిలో సృజనాత్మకతను వెలికి తీయాలి**

**కలెక్టర్ హనుమంత రావు**



**ప్రజాపక్షం/యాదాద్రి :** ఉపాధ్యాయులు పాఠశాల నుంచి విద్యార్థులను బావి శాస్త్రవేత్తలుగా ప్రోత్సహించి వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. గురువారం విద్యా జ్యోతి ఉన్నత పాఠశాల, రాయగిరిలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన మరియు జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ అవార్డు ప్రదర్శన 2023/24 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వళల చేసి ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను భావి శాస్త్రవేత్తలుగా మార్చేందుకు ఈ వైజ్ఞానిక ప్రదర్శన ఎంత ఉపయోగపడుతుంది అన్నారు. విద్యార్థులు భావిశాస్త్రవేత్తలుగా ఎదగాలంటే ఉపాధ్యాయులు బోధించే బోధనలు వాస్తవిక దృక్పథాన్ని దృష్టిలో పెట్టుకొని బోధించాలన్నారు. దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పిల్లలను ప్రోత్సహించడం, వారు బాధ్యతయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడం మన అందరి కర్తవ్యం అని అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనను కలెక్టర్ పరిశీలించారు. ప్రదర్శించిన వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. విద్యార్థినీ, విద్యార్థుల్లో శాస్త్రీయ నైపుణ్యం పెంపొందించడంతో పాటు సమాజానికి ఉపయోగపడే ఎన్నో ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు సృజనాత్మకత నైపుణ్యంను పెంపొందించుకోవాలని అలాగే వినూత్నమైన ఆలోచనలతో ప్రతి ఒక్కరు ఆలోచించి తమ భావి జీవితానికి పునాదులు వేసుకోవాలని సూచించారు. జిల్లా వైజ్ఞానిక సదస్సులో భాగస్వాములైన విద్యార్థులు భావిశాస్త్రవేత్తలుగా ఎదగాలని కాంక్షించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో మన జిల్లా విద్యార్థులు ముందు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సత్యనారాయణ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### ఇంటర్‌లో 75 శాతం ఉత్తీర్ణత సాధనకు కృషి

ఇంటర్మీడియట్‌లో 75 శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా కృషి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్‌లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా వైద్య అధికారి మాట్లడుతూ మనస్ గురించి వివరించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ర్యాగింగ్, డ్రగ్స్ మీద అధ్యాపకులకు, ప్రిన్సిపాల్‌కి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు బానిస కాకుండా ఎలా అవగాహన కల్పించాలో కళాశాల ప్రిన్సిపల్‌కు అవగాహన కల్పించారు. టెలి మానస్ ద్వారా విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోను కాకుండా ఉండడానికి టెలిమానస్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో చదువుతున్న మొదటి, రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి మంచి మార్కులు వచ్చే విధంగా ప్రిన్సిపాల్, అధ్యాపకులు కృషి చేయాలని తెలిపారు. ఇంటర్ విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలన్నారు. కళాశాలల అధ్యాపకులతో సమావేశాలను నిర్వహించారు. ఇంటర్ చదివే విద్యార్థులకు ప్రిన్సిపల్‌లకు అవగాహన కల్పించారు. హాస్టల్స్ చదివే పిల్లలకు నాణ్యమైన భోజ నం అందించాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉండే లా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతో ష్, జిల్లా ఇంటర్మీడియట్, నోడల్ అధికారి రమణి, బీసీ సంక్షేమ అధికారి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు మోదీ సర్కార్ మొండిచెయ్యి

**100 వసంతాల ఉత్సవాల సభను జయప్రదం చేయండి**

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి**



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కాలేజి మైదానంలో డిసెంబర్ 30న నిర్వహించనున్న సిపిఐ 100 వసంతాల ఉత్సవాల బహిరంగ సభను సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల కార్యకర్తలు జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం చెన్నారం గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి అడుపుల సత్యనారాయణ అధ్యక్షతన గ్రామశాఖ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ పల్లె పల్లెలో సిపిఐ పార్టీ సభ్యత్వాలను ముమ్మరంగా చేయాలని సిపిఐ నాయకులకు సూచించారు. పెండ్లిపాకుల ప్రాజెక్టు, కిష్టారాయినిపల్లి రిజర్వాయర్, నక్కలగండి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పాటు పడాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించి అన్ని వర్గాలకు సమన్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మోడీ ప్రభుత్వం కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రగల్బాలు పలికి నిరుద్యోగులకు మొండి చెయ్యి ఇచ్చిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్, కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తుందని అన్నారు. 44 లేబర్ కోడ్‌లను 4కోడ్‌లుగా కుదించి కార్మికుల స్వేచ్ఛను హరించిందని అన్నారు. మోడీకి అదానిపై ఉన్న ప్రేమ దేశంలోని నిరుపేదలపై లేదని అన్నారు. డిసెంబర్ 30న జరిగే సిపిఐ పార్టీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్‌రెడ్డి, మండల కౌన్సిల్ మెంబర్ కల్లు చరణ్‌రెడ్డి, ఇద్దయ్య, వీరస్వామి, పరిపూర్ణాచారి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-2 పరీక్షల ఏర్పాట్లు పూర్తి

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** ఈనెల 15, 16తేదీల్లో సూర్యాపేట, కోదాడ రీజినల్ పరిధిలో జరిగే గ్రూప్2 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పరీక్షలు సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. కోదాడలో 19, సూర్యాపేట జిల్లా కేంద్రంలో 30 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా 16857 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ఇన్విజీలేటర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, శాఖ పరమైన అధికారులు నియమించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష పత్రాలను తీసుకెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత అధికారులను సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 163బిఎన్ఎస్ఎస్ సెక్షన్ విధించనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 15, 16తేదీల్లో ఉదయం 10 గంటల నుండి 12:30 నిమిషాల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5:30వరకు పరీక్షలు జరగున్నట్లు తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు చరవాణి, ఎలక్ట్రానిక్స్ వస్తులు తీసుకరావద్దని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్, మరుగుదొడ్లు, త్రాగునీటితో పాటు మౌళిక సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.

### గ్రూప్ -2 పరీక్షలకు సర్వం సిద్ధం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఈనెల 15,16 తేదీల్లో జరగనున్న గ్రూప్2 పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ పరిధిలో మొత్తం 28 పరీక్ష కేంద్రాల్లో 7942 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. ఓఎంఆర్ షీట్లు 8వేలు రాగా డీఎస్పీ రాజశేఖర్‌రాజు ఆధ్వర్యంలో భద్రపరిచినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణ కోఆర్డినేటర్లుగా వెంకటరమణ, మిర్యాలగూడ తహసీల్దార్ హరిబాబులు వ్యవహరిస్తారని అన్నారు.

# ఎగుమతులకు అనువైన ఉత్పత్తులపై దృష్టి



**ప్రజాపక్షం/నల్లగొండ :** జిల్లాలో ఎగుమతులకు అనువైన ఉత్పత్తుల పై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎగుమతుల విధానంపై ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎగుమతులకు అనువైన ఉత్పత్తులు, క్లస్టర్ల అభివృద్ధికి కావాల్సిన పరిస్థితులను కల్పించాల్సిన అవసరం ఉందన్నారు .అలాగే ఎగుమతులకు అవసరమయ్యే ఉత్పత్తుల విషయంలో స్వయం సహాయక మహిళా సంఘాలకు ప్రోత్సాహం ఇస్తామని ,ఎస్ హెచ్ జి మహిళా సంఘాలు, ఉత్పత్తుల ఏర్పాటుపై ముందుకు వచ్చినట్లయితే వారికి అవసరమైన భూమిని తక్కువ రేటుకు ఇస్తామని తెలిపారు. ఎఫ్ఐఈఓ కులకర్ణి మాట్లాడుతూ ఎగుమతులకు అనువైన పరిశ్రమల ఏర్పాటు గురించి, వాటి విధానం గురించి వివరించారు.ఐటిఆర్‌సిటిఎస్ఐఐసి అధికారి క్లస్టర్ ఏర్పాటు చేసుకునే విధానం, క్లస్టర్ల గురించి తెలిపారు.ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ ,హార్టికల్చర్ డిడి సాయిబాబా, నాబార్డ్ , డిఆర్డిఓ అధికారులు ,టిఎస్ ఐఐసి అధికారులు, కట్టంగూరు ఎఫ్‌టిఓ అధ్యక్షులు నంద్యాల నరసింహారెడ్డి, రైస్ మిల్లర్ల అధ్యక్షులు, రైస్ మిల్లర్లు, పవర్లూమ్ అసోసియేషన్ అధ్యక్షులు, స్వయం సహాయక మహిళా సంఘాల కోఆర్డినేటర్లు తదితరులు హాజరయ్యారు.

### అంబులెన్సు సేవలను సద్వినియోగం

**ప్రజాపక్షం/ నల్లగొండ (కనగల్):** రాష్ట్ర ప్రభుత్వం అధునాతన సౌకర్యాలతో కనగల్ మండలానికి కేటాయించిన అంబులెన్సును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఉన్న అంబులెన్స్ కు భిన్నంగా సౌకర్యాలు కల్పించి అభివృద్ధి చేసి రూపొందించిన 108 అంబులెన్స్ వాహనాన్ని కనగల్ మండలానికి కేటాయించింది.ఈ వాహనాన్ని గురువారం జిల్లా కలెక్టర్ కనగల్ మండల కేంద్రంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించిన అధునాతన 108 అంబులెన్స్ వాహనంలో మానిటరింగ్ వ్యవస్థతోపాటు, ఎదైనా పాయిజన్ కేసు వచ్చిన స్త్రీతే దానికి అంబులెన్సులోనే చికిత్స అందించే విధంగా సౌకర్యాలు ఈ అంబులెన్స్ లో ఉన్నాయని ,ప్రజలు ఈ వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఆమె సబ్ సెంటర్ వారిగా మల్టీ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లతో సమీక్ష నిర్వహించారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ పక్కనే నిర్మాణంలో ఉన్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని పరిశీలించారు.భవన నిర్మాణం పూర్తయినందున ప్రారంభానికి కావలసిన ఏర్పాట్లను చేయాలని చెప్పారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ ,డిప్యూటీ డి ఎంహెచ్ ఓ వేణుగోపాల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి,సి పి ఓ వెంకటేశ్వర్లు,తహసీల్దార్ పద్మ, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.



## వృత్తి పట్ల నిబద్ధతతో పని చేసి గుర్తింపు



**ప్రజాపక్షం/సూర్యాపేట:** ప్రభుత్వం ద్వారా నూతనంగా నియామకమైన నీటి పారుదల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు వృత్తి పట్ల నిబద్దతతో పని చేసి గుర్తింపు తెచ్చుకోవాలని నీటి పారుదల శాఖ చీఫ్ సూపరింటెండెంట్ వి రమేష్ బాబు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్ఇ కార్యాలయంలో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన పరిచయ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలోని అధికారులు తమ శాఖ సీనియర్లను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. క్షేత్ర స్థాయిలో రైతులకు అందుబాటులో ఉండి చివరి ఆయకట్టు వరకు నీరు అందించేలా కృషి చేయాలన్నారు. కాలువల్లో నీరు నిలిచే చోట్లను, లీకేజీలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. తమకు తెలియని విషయాలను సీనియర్లు, లేదా ఉన్నతాధికారులను సంప్రదించి తెలుసుకోవాలని భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. నూతనంగా ఉద్యోగాల్లో చేరిన ఎఈలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ గోనే శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ శివధరంతేజ్, డిప్యూటి చీఫ్ ఇంజనీర్ ప్రేమ్‌చందర్, వెంకటరమణ, లక్మ్మారెడ్డి, హైద్రాబాద్ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము స్వామి, తెలంగాణ సిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ అసోసియేషన్ అధ్యక్షులు భూక్యా పాండు నాయక్, డి మల్సూర్, రమేష్ పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడల్లోనూ రాణింపు



**ప్రజాపక్షం/బీబీనగర్ :** విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని మండల అభివృద్ధి అధికారి వై.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా జరుగుతున్న సీఎం కప్ క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ కబడ్డీలో ప్రధాన బహుమతి జమీలపేట ఉన్నత పాఠశాల, ద్వితీయ బహుమతి ఉన్నత పాఠశాల బీబీనగర్, బాలికల విభాగంలో కొండమడుగు ఉన్నత పాఠశాల మొదటి బహుమతి సాధించగా బీబీనగర్ ఉన్నత పాఠశాల ద్వితీయ బహుమతి సాధించారు. కోకో పోటీల్లో బాలికల విభాగంలో బీబీనగర్ ఉన్నత పాఠశాల ద్వితీయ బహుమతి బట్టుగూడెం ఉన్నత పాఠశాల బాలికల విభాగంలో కొండమడుగు మొదటి బహుమతి సాధించగా బట్టుగూడం ద్వితీయ బహుమతి సాధించాయి. వాలీబాల్‌లో గుర్రాలదండి మొదటి బహుమతి సాధించగా ద్వితీయ బహుమతి పెద్ద పలుకు తండా బాలికల విభాగంలో బీబీనగర్ మొదటి బహుమతి సాధించగా బట్టుగూడం రెండవ బహుమతి సాధించాయి. క్రీడల్లో గెలుపొందిన వారికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోలి పింగళి రెడ్డి ఆర్థిక సహాయంతో క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిర ప్రేమ జ్యోతి, మాజీ ఎంపిటిసి ఎండి.అక్బర్, పింగళి అన్న యువసేన మండల అధ్యక్షులు ఎండి.మోహిన్, వివిధ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## 'సమగ్రశిక్ష' దీక్షకు టిజెఎస్ సంఘీభావం



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** తెలంగాణ రాష్టంలో కాంట్రాక్టు పద్ధతులో విధులు నిర్వహిస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత మూడు రోజుల నుండి తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ముందు జరుగుతున్న ఉద్యోగుల దీక్షను సందర్శించి సంఘీభావం తెలిపారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు ప్రాథమిక విద్యా స్థాయిలో విద్యారంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గత 18 సంవత్సరముల నుండి 19600 మందికి పైగా ఉన్నారు, గత ప్రభుత్వము రెగ్యులర్ చేస్తామని మభ్యపెట్టి చేయలేదని ఆరోపించారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మం జులా రెడ్డి, మహిళా కార్యదర్శి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి. సావిత్రి గారు, కోశాధికారి పుష్పలత గారు, సాయిల్ గారు, ఉపాధ్యక్షులు వెంకట్, జి వెంకటేశ్వర్లు,ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు,బంటు రవి, లలిత, కొండయ్య, యాదయ్య, యాట వెంకట్, జి వెంకటేశ్వర్లు,ధార వెంకన్న, శ్రీనివాస్, ఎర్రమల నాగయ్య, వి రమేష్, వసంత, సుజాత, నిరంజన్ పాల్గొన్నారు.

